

ఈవీఎం గోడౌన్ తనిఖీ

ఏలూరు(మెట్రో): కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ వెట్రిసెల్వి తనిఖీ చేశారు. సీసీ కెమెరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.



బ్లడ్ బ్యాంక్ అందని ద్రాక్షేనా!?

నూజివీడు ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు అందని ద్రాక్షగా తయారైంది. బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేసి విజయవాడ తరలిస్తున్నారు. 10లో ▸



భయాందోళనలో వైద్య సిబ్బంది

తణుకు ప్రభుత్వ ఆస్పత్రిలో రాత్రి వేళల్లో రోగులు, క్షతగాత్రుల కోసం వచ్చేవారు గొడవలు చేయడంపై వైద్య సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తోంది. 10లో ▸

ఉచిత విద్య.. నిధులు మిథ్య!

- రూ.2 కోట్ల వరకు ఫీజు చెల్లింపులు నిలిచిపోయిన వైనం
- ఈ ఏడాది సుమారు 1,500 దరఖాస్తులు



భీమవరం: ప్రైవేటు స్కూళ్లలో పేదలకు ఉచిత విద్య నందించే పథకానికి కూటమి ప్రభుత్వం ఎగనామం పెట్టనుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండేళ్లుగా జిల్లాలోని ప్రైవేటు స్కూళ్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.2 కోట్ల నిధులు విడుదల చేయకపోవడంతో ఈ ఏడాది ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్య కోసం చేరికలకు తల్లిదండ్రులు వెనుకడుగువేస్తున్నారు. విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్యనందించడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంది. ఒకే రకమైన యూనిఫాం, షూస్, టై, బెల్ట్ ధరించి ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థులను చూసి పేదలు సైతం తమ పిల్లలు ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివించాలనే కోరిక ఉండేది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రైవేటు స్కూల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు పేదలకు కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. ఐదేళ్లు నిండినవారికి రిజర్వేషన్ల ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు. దీనిలో భాగంగా ఆడపిల్లలు, హెచ్ఐవీ బాధిత పిల్లలు, దివ్యాంగులకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 6 శాతం సీట్లు కేటాయించాలి. ప్రైవేటు స్కూళ్లలో 1వ తరగతిలో చేరిన విద్యార్థులకు పట్టణ ప్రాంతాల్లో ఒక్కో విద్యార్థికి రూ.7,500, గ్రామీణ ప్రాంతాల్లో రూ.6,500 ప్రభుత్వం ఆయా పాఠశాలలకు నిధులు జమచేస్తుంది.

జిల్లాలోని 20 మండలాల పరిధిలో సుమారు 700 ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో 2022-23లో 1,162 మంది, 2023-24లో 1759 మంది చేరారు. వీరికి దాదాపు ప్రభుత్వం సుమారు రూ.2 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని అంచనా. దీంతో కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచే ఫీజులు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ప్రభుత్వం నిధులు సక్రమంగా చెల్లించకపోవడంతో ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్యకు చేరే విద్యార్థులు పునరాలోచనలో పడ్డారు. ఈ చేరికలకు గత నెల 28 నుంచి ఈ నెల 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. గత ఫీజులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో ప్రభుత్వాన్ని నమ్మి ఈ ఏడాది తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చేర్పించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు వెనుకడుగు వేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఫీజు తక్కువ. ప్రభుత్వం ప్రైవేటు స్కూళ్లకు నిధులు ఇవ్వకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పెద్ద మొత్తంలో వసూలుచేస్తే వారికి తలకు మించిన భారంగా పరిణమిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి



ప్రైవేటు స్కూళ్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రతిపాదనలు పంపించాం. రాష్ట్ర వ్యాప్తంగా నిధులు చెల్లించాల్సి ఉన్నందున త్వరలోనే ఆయా స్కూళ్లకు నిధులు విడుదలయ్యే అవకాశముంది. ఈ ఏడాది జిల్లాలో సుమారు 1,500 దరఖాస్తులు ఆన్‌లైన్ చేశారు. ఎంపికైన విద్యార్థులు ఎలాంటి సంకోచం లేకుండా ప్రైవేటు స్కూళ్లలో చేరి ఉచిత విద్య పొందవచ్చు.

– ఇ.నారాయణ, జిల్లా విద్యాశాఖాధికారి, భీమవరం

యోగాంధ్రను విజయవంతం చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం (ప్రకాశం చౌక్): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల ముందు నుంచే యోగాపై పలు కార్యక్రమాలను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో యోగాంధ్ర 2025 విజయవంతానికి చర్యలకు సంబంధించి ఆయుష్, మెడికల్, ఎడ్యుకేషన్, రెవిన్యూ సంబంధిత శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 19న నిర్వహించాల్సినన యోగాంధ్ర ఏర్పాట్లపై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగా క్యాంపులు నిర్వహించాలని తద్వారా ప్రజల జీవన శైలిపై యోగా ప్రాముఖ్యతను అందరికీ తెలిసేలా చేయాలని అన్నారు. యోగాపై వక్తృత్వ పోటీలు పెయింటింగ్, స్లోగన్లు వంటి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. జూన్ 19న సుమారు 5 వేల మంది యోగా కార్యక్రమంలో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.

న్యూస్‌రీల్

ప్రశాంతంగా ఈఏపీ సెట్



ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో పరీక్షకు హాజరైన విద్యార్థులను తనిఖీ చేస్తున్న దృశ్యం

భీమవరం: ఈఏపీ సెట్ గురువారం భీమవరంలో ప్రశాంతంగా జరిగింది. ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 170 మందికి 164 మంది, మధ్యాహ్నం 170 మందికి 165 మంది హాజరయ్యారు. డీఎన్నార్ అటానమస్ కళాశాలలో ఉదయం 100 మందికి 98 మంది, మధ్యాహ్నం 100 మందికి 99 మంది, డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 100 మందికి 96 మంది, మధ్యాహ్నం 100 మందికి 94 మంది హాజరయ్యారు. విష్ణు ఇంజనీరింగ్ కళాశాలలోఉదయం 107 మందికి 104 మంది, మధ్యాహ్నం 106 మందికి 102 మంది, విష్ణు ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 90 మందికి 86 మంది, మధ్యాహ్నం 90 మందికి 88 మంది విద్యార్థులు హాజరయ్యారు.

తాడేపల్లిగూడెంలో..

తాడేపల్లిగూడెం (టీఓసీ): వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం, సాయంత్రం 461 మందికి 441 మంది పరీక్షలకు హాజరయ్యారు. శశి ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం, సాయంత్రం 454 మందికి 432 మంది హాజరయ్యారు.

'పది' సప్లిమెంటరీ పరీక్షకు 76 శాతం హాజరు

భీమవరం: పది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షాలో భాగంగా గురువారం నిర్వహించిన గణితం పరీక్షకు 76.87 శాతం విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఇ.నారాయణ చెప్పారు. 3,856 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావల్సివుండగా 2,964 మంది హాజరయ్యారన్నారు. ఎస్ఎస్‌సీ(ఏపీఓఎస్ఎస్) పబ్లిక్ పరీక్షకు 378 మందికి 294 మంది విద్యార్థులు హాజరుకాగా ఇంటర్మీడియట్(ఏపీఓఎస్ఎస్) పరీక్షకు 620 మందికి 528 విద్యార్థులు హాజరయ్యారని ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని నారాయణ చెప్పారు.

మెడికల్ సర్టిఫికెట్లకు మరో అవకాశం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, భీమవరం, రాజమండ్రి జిల్లాల పరిధిలో పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ యాజమాన్యాల పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మెడికల్ సర్టిఫికెట్లు పొందడానికి మరో అవకాశం కల్పిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకట లక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న ఉదయం 9 గంటలకు ఏలూరులోని జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో నిర్వహించే ప్రత్యేక మెడికల్ క్యాంపునకు తప్పనిసరిగా హాజరు కావలసి ఉంటుందన్నారు.

అర్హులైన వైద్యులనే సంప్రదించాలి

పాలకొల్లు సెంట్రల్: గర్భిణులు అర్హులైన వైద్యులనే సంప్రదించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ జి.గీతాబాయి అన్నారు. గురువారం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఎంపీలు గర్భిణులకు అల్ట్రా సౌండ్ స్కానింగ్‌లు రిఫర్ చేయకూడదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం పొందడం వల్ల మాతృ మరణాలు, శిశు మరణాలు నియంత్రించవచ్చన్నారు. 9 నెలల గర్భిణీ సమయంలో కనీసం రెండు సార్లు స్కానింగ్ తప్పనిసరని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ హాస్పటల్ తణుకులో ఉచితంగా అల్ట్రా స్కానింగ్ చేస్తారన్నారు.

పెనుమంట్ర పోలీస్ స్టేషన్ కార్యాలయం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర: పెనుమంట్ర మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రీ మోడల్ చేసిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని గురువారం మధ్యాహ్నం ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ప్రారంభించారు. ఇంతవరకు పోలీస్ స్టేషన్ నిర్వహించిన విద్యా శాఖ భవనం శిథిలావస్థకు చేరడంతో మండల పరిషత్‌కు చెందిన పాత భవనాన్ని రీమోడల్ చేసి పోలీస్ స్టేషన్‌కు ఇచ్చారు. ఈ ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, నర్సాపురం డీఎస్పీ డాక్టర్ శ్రీవేద, పెనుగొండ సీఐ ఆర్.విజయ్ కుమార్, పెనుమంట్ర, పెనుగొండ, ఆచంట ఎస్సైలు కె.స్వామి, గంగాధర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో భద్రత కట్టుదిట్టం



కుక్కునూరులో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు



పోలవరంలో బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కుక్కునూరు: చత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు, కీలక నేత నంబాల కేశవ రావు మృతి చెందడంతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏజెన్సీలో కుక్కునూరు పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. గురువారం కుక్కునూరు మండల కేంద్రంలోని బ్యాంకుల్లో బాంబ్ స్క్వాడ్ డిటెక్టర్లతో, పోలీస్ డాగ్‌లతో తనిఖీ చేశారు. కుక్కునూరు, బూర్గంపాడు ఆర్ అండ్ బీ రహదారిపై వచ్చిపోయే వాహనాలను పోలీస్ సిబ్బంది తనిఖీ చేశారు. కుక్కునూరు మండలం అటు తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉండడం, గోదావరి పరివాహక ప్రాంతం కావడంతో పూర్తి అప్రమత్తంగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

పోలవరంలో తనిఖీలు

పోలవరం రూరల్: పోలవరం మండలంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్ నేపథ్యంలో తనిఖీలు నిర్వహించినట్లు పోలవరం ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

● అసహాయశూర.. అంజనీ కుమార



పాలకొల్లు సెంట్రల్: దాసోహాంజనేయస్వామి



పెనుమంట్ర: మార్టేరులో మహిళల శోభాయాత్ర

శ్రీ ఆంజనేయం.. భజే వాయుపుత్రం.. భజే రుద్రరూపం.. స్మరణలు మార్మోగాయి. జిల్లావ్యాప్తంగా హనుమజ్జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయాల్లో విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తుల శోభాయాత్రలు నేత్రపర్వంగా జరిగాయి.

– పాలకొల్లు సెంట్రల్/పెనుమంట్ర

భూముల కబ్జా యత్నంపై మహిళల నిరసన



కొయ్యలగూడెం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

కొయ్యలగూడెం: పరింపూడి పంచాయతీ సర్వే నంబర్ 311/2 లో నెలకొన్న వివాదాన్ని పరిష్కరించి తమకు న్యాయం చేయాలంటూ ఆ ప్రాంత మహిళలు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సుమారు 40 ఏళ్ల నుంచి ఉంటున్న వందలాది కుటుంబాలకు చెందిన వారి స్థలాలను కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వారి నుంచి రక్షణ కల్పించడంతోపాటు ఇప్పటికే ఉంటున్న వారికి స్థలాలను కొనుగోలు చేసిన వ్యక్తులకు ఆ సర్వే నంబర్ లోని భూములను కేటాయిస్తూ న్యాయం చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శించి ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కె.చెల్లన్నదొరకు వినతి పత్రం సమర్పించారు.

పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

ఏలూరు(మెట్రో): జిల్లాలో సింగిల్ విండో కింద పరిశ్రమల స్థాపనకు, ఇతర ప్రోత్సాహకాల మంజూరు విషయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి సూచించారు. కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ ప్రాధాన్యతను అనుసరించి పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. సింగిల్ విండో కింద అందిన 84 దరఖాస్తుల్లో ఇప్పటికే 51 దరఖాస్తులు ఆమోదం పొందగా మిగిలిన 33 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రపంచ ప్రీ-ఎక్లంప్సియా దినోత్సవం సందర్భంగా ప్రీ-ఎక్లంప్సియా వ్యాధిపై అవగాహన కలిగించే పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

యోగాంధ్రలో భాగస్వాముల్ని చేయాలి

యోగాంధ్రలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 21 వరకు యోగా ప్రాముఖ్యతను ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు.

ఎండీయూ ఆపరేటర్ల జీవితాలతో చెలగాటం



తణుకు తహసీల్దార్ అశోక్‌వర్మకు వినతిపత్రం అందిస్తున్న ఎండీయూ ఆపరేటర్లు



భీమడోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఎండీయూ ఆపరేటర్లు, హెల్పర్లు



కొయ్యలగూడెంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎండీయూ ఆపరేటర్లు

భీమడోలు: కూటమి ప్రభుత్వం తమ జీవితాలతో చెలగాటమాడుతుందని, ఎండీయూ వాహనాలకు కాలపరిమితి ఉన్నా ఇంటింటికీ రేషన్ అందించే వ్యవస్థను రద్దు చేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఎండీఎం ఆపరేటర్ల యూనియన్ పిలుపు మేరకు గురువారం భీమడోలు మండల ఎండీయు ఆపరేటర్ల అసోసియేషన్ సభ్యులంతా భీమడోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రతినిధులు పాము రాజు, చేబత్తిన అనిల్‌కుమార్ మాట్లాడుతూ 2027 జనవరి వరకు అగ్రిమెంట్లు ఉన్నప్పటికి రద్దు చేసి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పూనుకుందన్నారు. 2021లో కరోనా వంటి ఉపద్రవంలో మా జీవితాలను పక్కన పెట్టి ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా విధులను నిర్వహించి ప్రజలకు రేషన్ అందించి దేశ స్థాయిలో గుర్తింపు పొందామన్నారు. రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

కొయ్యలగూడెంలో..

ఎండీయు వాహనాల వ్యవస్థ అమలుకు కుదుర్చుకున్న అగ్రిమెంటును ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని ఎండీయూ ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. తమని పక్కన పెట్టడంతో 19 వేల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. కరోనా సమయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించామని ఇంటింటికి తిరుగుతూ వికలాంగులకు వృద్ధులకు రేషన్ సరఫరా చేశామని అన్నారు. ఎండీయు వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఇప్పుడు రద్దు చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఎండీయు వాహనాలను రద్దు చేయాల్సి వస్తే వాటిపై ఉన్న రుణాలను ప్రభుత్వమే భరించాలని, వాహనాలను నిర్వాహకులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ కె.చెలన్నదొరకు వినతిపత్రం సమర్పించారు.

తణుకు తహసీల్దార్ కార్యాలయం వద్ద..

తణుకు అర్బన్: ఎండీయూ వాహనాల ఆపరేటర్లు తణుకు తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకోవాలని, ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీని పునరుద్ధరించాలని నినాదాలు చేశారు. ఎండీయూ వాహనాల సంఘ నాయకుడు జగన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కుటుంబాలను రోడ్డున పడేశారన్నారు. ఐదేళ్లకు ఇంటి గుమ్మంలోకే రేషన్ సరుకులను అందించి ఎండీయూ వ్యవస్థ ప్రజల మన్ననలు పొందిందని చెప్పారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి సరుకుల పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం ఆలోచించి పునరుద్ధరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

సదరం.. నరకం



ఏలూరు జీజీహెచ్‌లో సదరం క్యాంపునకు వచ్చిన పింఛన్‌దారులు

కూటమి ప్రభుత్వం పింఛన్ల ఎరివేతే లక్ష్యంగా బడుగు జీవితాలతో ఆడుకుంటోంది. కళ్లకు కట్టినట్లు అవయవ లోపం కనిపిస్తున్నా.. మానసిక వికలాంగుడని తెలిసినా పింఛన్ అర్హత ఉందో లేదో కొత్తగా తెలుసుకోవడం కోసం సదరం క్యాంపు వద్ద పడిగాపులు కాయిస్తున్నారు. గత ప్రభుత్వంలో వీరు అర్హత లేకుండా పింఛన్ తీసుకుంటున్నారని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తూ వారిని వేధిస్తోంది. గురు, శుక్ర, శనివారాల్లో ఏలూరులోని జీజీహెచ్‌లో సదరం క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ సదరం క్యాంపులో దివ్యాంగులు, మానసిక వికలాంగులకు పరీక్ష చేసి సర్టిఫికెట్ అందిస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి ఎందరో ఉదయం 8 గంటలకే వచ్చి పడిగాపులు కాశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్/ఏలూరు



టోకెన్ల కోసం క్యూ



మాకేంటి ఈ కర్మ..



ఎంతసేపు ఈ నిరీక్షణ

క్లుప్తంగా

ఏలూరు రైల్వేస్టేషన్‌లో మొబిలైజేషన్ డ్రిల్



రైల్వే స్టేషన్‌లో మొబిలైజేషన్ డ్రిల్ నిర్వహిస్తున్న రైల్వే పోలీసులు

ఏలూరు (టూటౌన్): ఏలూరు రైల్వేస్టేషన్‌లో గురువారం సాయంత్రం రైల్వే ఎస్పీ పి.సైమన్, ఏలూరు ఆర్‌పీఎఫ్ సీఐ, ఎస్సై ఇతర సిబ్బందితో మొబిలైజేషన్ డ్రిల్ నిర్వహించారు. బెదిరింపులు, ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, వరదలు వంటి అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తత, ప్రతిస్పందనను తనిఖీ చేయడం ఈ డ్రిల్ లక్ష్యం అని వివరించారు. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత ప్రస్తుత భద్రతా పరిస్థితులపై కూడా సిబ్బందికి వివరించారు.

ఆంజనేయస్వామికి లక్ష తమలపాకుల పూజ



స్వామివారికి లక్షతమలపాకుల పూజ నిర్వహిస్తున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం: హనుమద్ జయంతిని పురస్కరించుకుని గుర్వాయిగూడెం మద్ది క్షేత్రంలో గురువారం ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజ జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం విశేష పూజల అనంతరం శ్రీ సువర్చలా హనుమద్ కల్యాణం, సాయంత్రం గుర్వాయిగూడెం, చక్రదేవరపల్లి గ్రామాల్లో స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఆర్‌వీ చందన తెలిపారు.

నిందితుడికి రిమాండ్

భీమవరం: భీమవరం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయలంలో కర్రి మాణిక్యం (79) అనే వృద్ధురాలిని కొట్టడంతో మృతి చెందిన కేసులో నిందితుడైన మృతురాలి మనవడు తోట మధును పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండు విధించి తణుకు ఉప కారాగారానికి పంపించారని సీఐ జి.కాళీచరణ్ తెలిపారు.

బ్లడ్‌బ్యాంక్ సౌకర్యం అందని ద్రాక్షేనా!?

- నూజివీడు ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌కే పరిమితం
- రక్తం కావాలంటే విజయవాడ, గుడివాడలకు పరిగెత్తాల్సిందే



నూజివీడు ఏరియా ఆసుపత్రిలోని నూతన భవనం (ఫైల్)

నూజివీడు: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నూజివీడులోని 100 పడకల ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు సదుపాయం అందని ద్రాక్షగా తయారైంది. శస్త్రచికిత్సలు, కాన్పులు, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు చికిత్స చేసే సమయంలో రక్తం అవసరం ఎంతో ఉంటుంది. ఇక్కడ బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో ప్రథమ చికిత్స చేసి విజయవాడకు తరలించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయమనే డిమాండ్ గత రెండు దశాబ్దాల కాలంగా ఉన్నప్పటికీ వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

గుడివాడ, విజయవాడ నుంచి తెస్తున్నారు

నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి, విస్సన్నపేట, రెడ్డిగూడెం, మైలవరం, బాపులపాడు తదితర మండలాల నుంచి నూజివీడు ఏరియా ఆసుపత్రికి ప్రతిరోజూ 450 మంది వరకు రోగులు చికిత్స నిమిత్తం వస్తుంటారు. ప్రతినెలా కాన్పులతో పాటు జనరల్ సర్జన్స్, ఆర్థోతో పాటు ఇతర శస్త్రచికిత్సలు 320 వరకు జరుగుతాయి. కొన్నిసార్లు రోడ్డు ప్రమాదాల్లో తీవ్ర గాయాలైన క్షతగాత్రులకు ఎక్కించేందుకు రక్తం అందుబాటులో లేకపోవడంతో విజయవాడకు రిఫర్ చేయాల్సి వస్తోంది. అలా కాకుంటే విజయవాడ, గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్‌బ్యాంకు నుంచి రక్తాన్ని తెప్పించి ఆ తరువాత ఆపరేషన్‌లు చేస్తున్నారు.

బ్లడ్‌బ్యాంకు వస్తే ఎన్నో లాభాలు

ఏరియా ఆసుపత్రిలో బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేసినట్లయితే ఎన్నో లాభాలు చేకూరతాయి. కాన్పులకు సంబంధించిన శస్త్రచికిత్సలు గాని, జనరల్ శస్త్రచికిత్సలు గాని, ప్రమాదాల్లో తీవ్ర గాయాలైన వారికి సంబంధించిన చికిత్సను గాని ఇక్కడ నిర్వహించడానికి వీలుంటుంది. అంతేగాకుండా రక్తదాతల నుంచి రక్తాని ఇక్కడే స్వీకరించవచ్చు. అలాగే పట్టణంలో, చుట్టుపక్కల గ్రామాల్లో, కళాశాలల్లో రక్తదాన శిబిరాలను నిర్వహించి రక్తాన్ని అందుబాటులో ఉంచుకోవచ్చు. పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులకు కూడా అవసరమైన రక్తాన్ని ఇవ్వడానికి సైతం వీలుంటుంది. బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు సైతం ఇక్కడ సిద్ధంగా ఉన్నప్పటికీ బ్లడ్ బ్యాంక్‌ను మాత్రం ఏర్పాటు చేయడం లేదు.

ప్రతిపాదనలు పంపాం



బ్లడ్‌బ్యాంకు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. అధికారులు తనిఖీలు పూర్తి చేసిన అనంతరం బ్లడ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. ప్రస్తుతం ఏరియా ఆసుపత్రిలో బ్లడ్‌స్టోరేజీ సెంటర్ మాత్రమే ఉంది. రక్తం కావాలంటే గుడివాడ ఏరియా ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకు నుంచి, విజయవాడలోని రెడ్‌క్రాస్‌కు చెందిన బ్లడ్‌బ్యాంకు నుంచి తీసుకొస్తున్నాం.
– డా.ఆర్ నరేంద్రసింగ్, ఆసుపత్రి సూపరింటెండెంట్

సొసైటీలు ఆడిట్ చేయించుకోవాలి



మాట్లాడుతున్న ప్రతాప్ సింగ్ భుక్యా

తణుకు అర్బన్: కో–ఆపరేటివ్ సొసైటీలు ఐటీ చట్టం నిబంధనల ప్రకారం అకౌంట్స్‌ను సరైన సమయానికి ఆడిట్ చేయించుకోవాలని, క్రమం తప్పకుండా ఐటీ రిటర్న్లు దాఖలు చేయాలని ఇన్‌కమ్ ట్యాక్స్ రాజమండ్రి రేంజ్ జాయింట్ కమిషనర్ ప్రతాప్ సింగ్ భుక్యా అన్నారు. తణుకు రోటరీ క్లబ్‌లో గురువారం సొసైటీల సభ్యులకు అకౌంట్స్ ఆడిట్ తదితర విషయాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిర్ణీత సమయానికి ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడం వలన ఐటీ చట్టం 1961 ప్రకారం సెక్షన్ 80పి డిడక్షన్ పొందవచ్చని స్పష్టం చేశారు. అనంతరం సీఏ కారుమూరి ధనసాయి ఆదాయపు పన్ను చట్టంలో నూతన నిబంధనలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదాయపు పన్ను అధికారి సీపీకే దొర, జిల్లా ఆడిట్ అధికారి మానేపల్లి సాయిబాబా, డీసీవో శ్రీనివాస్, డీసీఏవో అంబేడ్కర్, ఆదాయపు పన్ను శాఖ అధికారులు, సొసైటీల సభ్యులు పాల్గొన్నారు.

భయాందోళనలో ఆస్పత్రి వర్గాలు

- అత్యవసర విభాగమా అమ్మ బాబోయ్..
- రాత్రి వేళల్లో మందుబాబుల వీరంగంతో హడల్
- నైట్ డ్యూటీ అంటే బెంబేలెత్తిపోయే పరిస్థితి
- పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని డిమాండ్



తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రి

తణుకు అర్బన్: తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని వైద్యవర్గాలు విధి నిర్వహణ చేయాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులంటే హడలెత్తిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అత్యవసర విభాగానికి రాత్రి వేళల్లో రోగులు, క్షతగాత్రుల కోసం వచ్చేవారు అలజడి సృష్టిస్తుండడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 19వ తేదీ రాత్రి చిన్నపాటి గాయంతో ఆస్పత్రి అత్యవసర విభాగానికి వచ్చిన పాతవూరుకు చెందిన ఇద్దరు సోదరులు వైద్యవర్గాలను అసభ్యపదజాలంతో విరుచుకుపడడమే కాకుండా దాడికి సైతం ప్రయత్నించి భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ సత్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఇటీవల ఇటువంటి చిన్నాపెద్దా ఘటనలు చోటుచేసుకుంటుండగా పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను వేడుకున్నా పట్టించుకోవడం లేదని వైద్యవర్గాలు ఆందోళన చెందుతున్నారు.

100 గ్రామాలకు పెద్దాసుపత్రి

తణుకు నియోజకవర్గానికి సంబంధించి సుమారు 10 కిలోమీటర్లుపైగా జాతీయ రహదారి ఉండడంతో ఇటు అలంపురం నుంచి సిద్ధాంతం పైవరకు జరిగే రోడ్డు ప్రమాదాలన్నీ తణుకు ఆస్పత్రికే తరలిస్తుంటారు. అంతే కాకుండా చుట్టుపక్కల 100 గ్రామాలకు పెద్దాసుపత్రిగా సేవలందిస్తుండడంతో అధికశాతం ఈ ఆస్పత్రికి వైద్యసేవల కోసం వస్తుంటారు. నిత్యం 150 పడకలు నిండి ఉండగా, 600పైగా ఓపీ సంఖ్య ఇక్కడ నమోదవుతోంది. ఇంతటి ప్రాధాన్యత ఈ ఆస్పత్రికి ఉండడంతో పగలు, రాత్రి కూడా రోగులు, సహాయకులతో రద్దీగానే ఉంటుంది. అటువంటి ఆస్పత్రిలో వైద్యవర్గాలకు రక్షణ కల్పించకపోగా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటుచేయమంటే ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

నిత్యం రద్దీగా అత్యవసర విభాగం

జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని అత్యవసర విభాగానికి ప్రతిరోజూ రాత్రి సమయంలో వివిధ కారణాలతో వైద్యంకోసం వస్తుంటారు. ముఖ్యంగా ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు, కొట్లాటల్లో గాయపడిన వారు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఆ సమయంలో వారితోపాటు సహాయకులు, బంధువులు మద్యం మత్తులో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుంటారని సిబ్బంది వాపోతున్నారు. రాత్రి సమయంలో అత్యవసర విభాగంలో ఉండే ఒక వైద్యుడితోపాటు సిబ్బంది, ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది విధుల్లో ఉంటారు. అయితే వారికి నచ్చినట్లుగా వైద్యం చేయకపోయినా, లోపలకు అనుమతించకపోయినా దాడులకు దిగే పరిస్థితులు ఇక్కడ జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులతోపాటు పదుల సంఖ్యలో లోపలకు రావడం వలన వైద్యసేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందరూ లోపలకు రావద్దంటున్న సిబ్బందిపై మందుబాబులు బీభత్సం చేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమయంలో మహిళా వైద్యులు విధుల్లో ఉండాలంటనే భయంతో వణికిపోతున్నారని వైద్యవర్గాలు చెబుతున్నారు. ముఖ్యంగా ఏరులై పారుతున్న మద్యానికి బానిసలైన మందుబాబులు ఆస్పత్రికి వస్తే చాలు వైద్యవర్గాల గుండెల్లో రైళ్లు పరిగెట్టే పరిస్థితి ఇక్కడ నెలకొంది.

పశువుల్లో గురక వ్యాధి నివారణ ఇలా..



మెట్ట ప్రాంతంలో రైతులు పెంచుతున్న దేశవాళీ గేదెలు (ఫైల్)



చింతలపూడి: వర్షాకాలంలో గేదెలు, గేదె దూడలు, గొర్రెలు, మేకల్లో ఎక్కువగా వచ్చే వ్యాధి గురక వ్యాధి. దీనినే గొంతు వాపు వ్యాధి అని కూడా పిలుస్తారు. పశువుల్లో వచ్చే వ్యాధుల్లో ఇది అత్యంత ప్రమాదకరమైనది. గురకవ్యాధి సోకిన పశువులకు అందించాల్సిన చికిత్సను గురించి పశుసంవర్ధక శాఖ ఏడీ డా జె. లింగయ్య వివరించారు.

ఎలా సంక్రమిస్తుంది

పాశ్చురెల్లా మల్టోసిడా అనే బ్యాక్టీరియ వల్ల పశువులు, గొర్రెలు, మేకల్లో వచ్చే ఈ వ్యాధి క్రిములు ఎడతెరిపి లేని ముసురు వాతావరణంలో వేగంగా వృద్ధి చెందుతాయి. కలుషితమైన నీరు, మేత, పరికరాలు, విసర్జకాలు, స్రావాలు, కళేబరాలు, మాంసం ద్వారా వేగంగా వ్యాప్తి చెందుతాయి. ఇందుకు ఈగలు, దోమలు, ఇతర కీటకాలు కూడా దోహదపడతాయి. వ్యాధి క్రిములు శ్వాస, జీర్ణ వ్యవస్థ, దోమ కాట్ల ద్వారా శరీరంలోకి ప్రవేశించి ఎర్ర రక్త కణాలను ధ్వంసం చేసి రక్తం ప్రాణవాయువు ప్రక్రియను దెబ్బ తీస్తుంది. దీంతో ప్రాణ వాయువు సరిగా అందక పశువులు గురక పెట్టడం, రొప్పడం, ఆయాసపడటం వంటి లక్షణాలను ప్రదర్శిస్తుంది. పశువుల శరీర ఉష్ణోగ్రత 106 నుంచి 108 ఫారిన్‌హీట్ వరకు పెరగడం, కనుపాపలు ఎర్రగా మారిపోవడం, మేత నెమరు నిలిచి పోవడం, మెడ గొంతు వాయడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి క్రిములు శరీరంలోకి ప్రవేశించిన 12 నుంచి 36 గంటలకు వ్యాధి లక్షణాలు కనిపించి, సకాలంలో సరియైన వైద్యం అందకపోతే మరో 12 నుంచి 24 గంటల్లో పశువు మరణిస్తుంది.

గురక వ్యాధికి చికిత్స

వ్యాధిని గుర్తించిన మరుక్షణం రక్త పరీక్షలు నిర్వహించాలి. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరు చేయాలి. పశువులను నిలబెట్టి మాత్రమే వైద్యం చేయడం శ్రేయస్కరం. యాంపిసిల్లిన్, క్లోక్సా సిలిన్, జెంటా మైసిన్, సెఫలాక్సిన్ వంటి యాంటీ బయోటిక్ మందుల్ని సరియైన మోతాదులో అవసరాన్ని బట్టి రక్తంలోకి ఎక్కిస్తే వేగంగా ఉపశమనం కలుగుతుంది. సాంబ్రాణి ధూపం వేయడం కూడా మంచిదే. వ్యాధి నిరోధక శక్తిని పెంచే మోమెజోల్ ఇంజక్షన్‌లు, బి-కాంప్లెక్స్ ఇంజక్షన్‌లు బాగా నీరసించిన పశువుకైతే డెక్ట్రోజ్ సెలైన్లు అవసరం కూడా ఉంటుంది.

నివారణ ఇలా..

గురకవ్యాధి సోకిన పశువులకు రోగ క్రిములను కలిగిన కలుషిత మేత, నీరు, కళేబరాలను దూరంగా తరలించాలి. కళేబరాలను లోతుగా పూడ్చి వేయడం మంచిది. పరిసరాల్లో క్రిమి కీటకాలు వృద్ధి చెందకుండా పొడిగా ఉంచాలి. డీడీటీ, గమాక్సిన్, సైపర్ మెథ్రిన్, కార్బొరిల్ వంటి క్రిమి సంహారకాలతో క్రిమి రహితం చేయాలి. పొరుగు ప్రాంతాల నుంచి వచ్చిన పశువులను కనీసం వారం రోజులన్నా వేరుగా ఉంచి వ్యాధి లేదని నిర్ధారించుకున్నాక మిగిలిన పశువులతో కలవనివ్వాలి. గురకవ్యాధి నివారణకు ప్రభుత్వం ఏటా ఉచితంగా టీకాలు వేయిస్తుంది. ప్రస్తుతం గురకవ్యాధి, జబ్బవాపు, గాలికుంటు వ్యాధుల నిర్మూలనకు ఒకే వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. పశువైద్యుల సూచనల మేరకు ఈ టీకాలను తొలకరి తొలి దశలో లేదా ఎండలు ముదరక ముందు వేయిస్తే మంచిది.



డా. జె.లింగయ్య, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్

అత్యాచారం కేసులో నిందితుడికి పదేళ్ల జైలు

ఏలూరు (టూటౌన్): అత్యాచారం కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధిస్తూ ఏలూరు మహిళా కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఏపీపీ డీవీ రామాంజనేయులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బుట్టాయగూడెం మండలం సూరప్పగూడెం గ్రామానికి చెందిన కోసూరి అంజిప్రసాద్ అదే మండలం రాచన్నగూడెంకు చెందిన యువతిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడి గర్భవతిని చేశాడు. తరువాత ఆమెతో పెళ్లికి నిరాకరించాడు. దీనిపై పెద్దల్లో పెట్టి అడిగించినా ఒప్పుకోలేదు. తన కుమారుడికి వేరే అమ్మాయితో పెళ్లి చేస్తామని అంజి ప్రసాద్ తల్లిదండ్రులు ఆమెను వెళ్లగొట్టారు. దీనిపై యువతి ఫిర్యాదు మేరకు జీలుగుమిల్లి పోలీసు స్టేషన్‌లో 2021 ఏప్రిల్ 20న అప్పటి ఎస్సై ఓ.విశ్వనాథ బాబు కేసు నమోదు చేశారు. అప్పటి పోలవరం సీఐ ఏఎస్ఎన్. మూర్తి దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో ఏలూరు మహిళా కోర్టు 5వ అదనపు జిల్లా జడ్జి ఆర్‌వీవీ మురళీకృష్ణ ముద్దాయి అంజిప్రసాద్‌కు పదేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. అలాగే అతడి తల్లిదండ్రులు రామలక్ష్మి, సాంబశివరావులకు ఆరు నెలలు జైలు, వెయ్యి రూపాయిల చొప్పున జరిమానా విధించారు. కేసు విచారణకు జీలుగుమిల్లి ఎస్సై నరేష్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ పరమేష్, కోర్టు మోనిటరింగ్ సెల్ హెడ్ కానిస్టేబుల్ కేఎస్ఎన్ మూర్తి సహకరించారు. బాధితురాలి తరపున ఏపీపీ డీవీ రామాంజనేయులు వాదనలు వినిపించారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ను 22 శాతానికి పెంచాలి



మాట్లాడుతున్న చీకటిమిల్లి మంగరాజు

తాడేపల్లిగూడెం (టీఓసీ) : ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ను 22 శాతానికి పెంచాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల మంది మాలలు ఉన్నారని తెలిపారు. మాలలకు 7.5 శాతం రిజర్వేషన్ సరికాదని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. హైకోర్టులో మాల సంఘాలు పిల్ వేయడం, కోర్టు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చెల్లదని తీర్పు రావడం ఖాయమన్నారు. ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మాల సంఘాల జేఏసీ నాయకులు గంటా సుందర్ కుమార్, కేసీ రాజు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన యువకుడి హత్య..?

భీమవరం: భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మిస్సింగ్ కేసులోని ఓ యువకుడు హత్యకు గురైనట్లు తెలిసింది. ఈనెల 4వ తేదీన కనిపించకుండా పోయిన యువకుడిని పట్టణానికి చెందిన ఒక కుటుంబం హత్య చేసి మృతదేహాన్ని గోనెసంచిలో కట్టి తూర్పుగోదావరి జిల్లా జొన్నాడ ప్రాంతంలో విడిచినట్లు సమాచారం. యువకుడి కుటుంబ సభ్యులకు ఆకాశరామన్న ఉత్తరం ద్వారా హత్య జరిగినట్లు తెలియడంతో యువకుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టగా యువకుడిని హత్య చేసినట్లు ఆ కుటుంబం అంగీకరించినట్లు తెలిసింది. దీనితో జొన్నాడ ప్రాంతానికి వెళ్లిన పోలీసులు గోనె సంచిలో ఉన్న మృత దేహాన్ని గుర్తించి హత్యకు కారణమైన వ్యక్తులను విచారిస్తున్నట్లు సమాచారం.

కన్నాయగూడెంలో చోరీ

కొయ్యలగూడెం : మండలంలోని పొంగుటూరు పంచాయతీ పరిధిలోని కన్నాయగూడెం గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. బాధితురాలు గద్దే రాణి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గద్దే రాణికి చెందిన పాత పెంకుటిల్లును రేకుల షెడ్డుగా మారుస్తున్నారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న పూరి గుడిసెలో సామాన్లు పెట్టుకుని కుటుంబసభ్యులతో అక్కడే నిద్రిస్తున్నారు. అర్ధరాత్రి 2 గంటల సమయంలో మెలకువ వచ్చి చూసినప్పుడు, పెట్టెను కోసి ఉండటాన్ని గుర్తించింది. వెంటనే పెట్టెను పరిశీలించగా, ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన రూ.5 లక్షల నగదు, 9 కాసుల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, చోరీపై ఆధారాలు సేకరిస్తున్నారు.

ఆదివాసీ గిరిజనులపై అమానుషం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు

భీమవరం: ఆదివాసీ గిరిజనులను కగార్ పేరుతో ఊచకోత కోస్తున్నారని నక్సలైట్లు పేరుతో అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం దారుణమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. భీమవరం సీపీఐ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీ జిల్లా సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే వంకతో నక్సలైట్లను నిర్దాక్షిణ్యంగా కాల్చిచంపడం దుర్మార్గమన్నారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇచ్చిన అర్జీలపై తక్షణం చర్యలు తీసుకోవాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2వ తేదిన తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు ముప్పాళ్ళ చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ సీపీఐ జిల్లా మహాసభలు ఆగస్టు 6, 7 తేదీల్లో ఉండిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముందుగా పహల్గాం ఘటనలో మృతులకు, ఇటీవల మృతి చెందిన సీపీఐ నాయకులు జక్కంశెట్టి నాగేశ్వరరావు, మొల్లేటి చినవెంకటరెడ్డి కుటుంబాలకు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొన్నారు.

రొయ్యల పట్టుబడికి వెళ్లనివ్వడం లేదు

సాక్షి టాస్క్‌ఫోర్స్: తన రొయ్యల చెరువులో రొయ్యల పట్టుబడికి వెళ్లనీయకుండా టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో వారితో ఏర్పడిన ఘర్షణలో స్పృహ తప్పి ఆస్పత్రి పాలయ్యాడు పెదపాడు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన ఘంటసాల సుబ్బారావు. దీంతో అతడిని ఏలూరులోని ఆయుష్ ఆసుపత్రికి అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. తాము వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుదారులమనే నెపంతోనే తమను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సుబ్బారావు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. రాజకీయ కక్షల నేపథ్యంలో చెరువుల్లో చేపలు, రొయ్యలు పట్టనీయకుండా అడ్డుకుంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సుబ్బారావుకు చెందిన చెరువుల్లో చేపలను పట్టనీయలేదు. దీనిపై అధికారులను ఆశ్రయించినా ప్రయోజనం లేకపోవడంతో బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. అనంతరం హైకోర్టు ఆదేశాల మేరకు చెరువులో చేపలు పట్టుకున్నారు. మరలా రొయ్యలను పట్టుకోనివ్వకుండా అడ్డుకోవడంతో సుబ్బారావు ఆందోళనకు లోనై ఆస్పత్రిపాలయ్యాడని ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వం విరమించుకోవాలి

భీమవరం: రేషన్‌షాపుల నుంచి మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు (ఎండీయూ) ద్వారా నిత్యావసర సరుకులు సరఫరా చేసే వ్యవస్థను రద్దు చేయకుండా మరింత మెరుగుపర్చి ఇంటింటికీ రేషన్ సరుకులు సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జేవీ గోపాలన్ డిమాండ్ చేశారు. గురువారం భీమవరంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎండీయూ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటి వద్ద బియ్యం అందించడంతోపాటు వాహనాల వద్ద రేషన్ తీసుకోలేకపోయిన వారికి రేషన్ డిపో వద్ద సరుకులు తీసుకునేట్లుగా ఏర్పాటు చేయాలన్నారు.



క్లుప్తంగా

గూడెంలో 10.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం పట్టణ, పరిసర గ్రామాల్లో గడచిన 24 గంటల్లో 10.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్ గురువారం తెలిపారు. పెంటపాడు మండలంలో 28.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం తనిఖీ



శిక్షణను తనిఖీ చేస్తున్న కమిషనర్ యేసుబాబు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 8వ వార్డులో ప్రగతి కళాశాల నుండు, 23 వవార్డు ప్రైమరీ స్కూల్‌లో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని గురువారం మునిసిపల్ కమిషనర్ ఏసుబాబు ఆకస్మికంగా తనఖీలు చేశారు. శిక్షణ తరగతులు, వసతులు, శిక్షణ వివరాలు, ట్రైనర్ ఇస్తున్న శిక్షణ ఏ విధం గా ఉంది, అభ్యర్థుల హాజరు తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పర్సా సత్యనారాయణ జీవితం ఆదర్శనీయం



పర్సా సత్యనారాయణ వర్ధంతి సభ

తాడేపల్లిగూడెం (టీఓసీ): కార్మిక నేత, మార్క్సిస్టు యోధుడు పర్సా సత్యనారాయణ 10వ వర్ధంతిని గురువారం తాడేపల్లిగూడెం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో జవ్వాది శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. పర్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ పర్సా జీవిత విశేషాలను, చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను వెల్లడించారు. యువత పర్సా సత్యనారాయణ జీవితాన్ని ఆదర్శంగా తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెడ్ల రామకృ ష్ణ, అయినాల సత్యనారాయణ, లచ్చిపతుల శ్రీను, యడవల్లి వెంకట దుర్గారావు, అడపా లోవ, కన్నంరెడ్డి శివాజీ, చిట్టేటి సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అత్తిలి: విద్యార్థులు మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిం చుకోవచ్చని రిసోర్సుపర్సన్ కె కోమలి అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం అత్తిలి శాఖా గ్రంథాలయంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. పుస్తక పఠనం, నీతి కథలు చెప్పడంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయాధికారి డి కృష్ణారావు, పి వెంకటేశ్వరరావు, కె సౌజన్య, జి యామిని, వి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై పవర్ టిల్లర్లు పంపిణీ



రైతులకు పవర్ టిల్లర్లను అందజేస్తున్న దృశ్యం

అత్తిలి: వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మండలంలో నలుగురు రైతులకు పవర్ టిల్ల ర్లను పంపిణీ చేసామని మండల వ్యవసా యశాఖ అధికారి టీకే రాజేష్ చెప్పారు. గురు వారం అత్తిలి వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద వీటిని లబ్ధిదారులకు అందజేసారు. ఒక్కో ట్రాక్టర్ ఖరీదు రూ. 2.30 లక్షలుగా కాగా రూ. లక్ష సబ్సిడీతో పవర్ టిల్లర్‌లను అందజే శామని చెప్పారు.స్థానిక నాయకులు దాసం ప్రసాద్, కేతా సత్యనారాయణ, ఇరగవరం ఏఓ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలివే

తణుకు అర్బన్: తణుకు మండలం తేతలి, అత్తిలి సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ లైన్ల్ మర మ్మతులు నిర్వహణ నిమిత్తం శుక్రవారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుం దని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీరు కె.న రసింహామూర్తి తెలిపారు. తేతలి, పసలపూడి, వడ్లూరు, పైడిపర్రు, తేతలి ఇండస్ట్రియల్ ఎస్టేట్, సూర్యప్రభ ఇండస్ట్రియల్ ఎస్టేట్, తేతలి హౌసింగ్ కాలనీ, అత్తిలి ఆరవల్లి, మం చిలి, దంతుపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సహకరించాలని కోరారు.

గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే
- ఉన్నతాధికారులు పర్యవేక్షణ కరువు





అలంపురం బీసీ ఏరియాలో దుర్వాసన వెదజల్లుతున్న మురుగుబోదెలు

పెంటపాడు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా జీవిం చవచ్చు. మండల కేంద్రం పెంటపాడు పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. మారు తున్న వాతావరణ పరిస్థితులకు తోడు పారిశుద్ధ్య సమస్యతో రోగాలు వ్యాప్తి చెందుతాయని ప్రజలు భయపడుతున్నారు. అలంపురం బీసీ ఏరియాలో చెత్త పేరుకుపోయింది. ఈ దారి పొడవునా చెత్త కారణంగా ఇటు వైపు ప్రయాణంలో ముక్కు మూసుకొని మందుకు సాగాల్సిన పరిస్థితి నెలకొం ది. దీంతో ప్రజలు దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవు తున్నారు. లక్షలాది రూపాయలు వ్యయంతో నిర్మిం చిన చెత్త నుంచి సంపద కేంద్రాలు అలంకారప్రా యంగా మారాయని ప్రజలు నిశితంగా విమర్శిస్తు న్నారు. కనీసం ఆయా కేంద్రాల్లో వర్మీకంపోస్టు తయారీ ప్రక్రియ సైతం కానరాని పరిస్థితి. చెత్త నుంచి సంపద తయారీపై కార్యక్రమాల నిర్వహ ణకు మినహా సంపద సృష్టి నీటి మీద రాతలా మారుతుంది. డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో దోమలు విజృంభిస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధి కారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరు తున్నారు.

సీహెచ్‌వోల ధర్నాతో అందని వైద్యం:

మరో పక్క సీహెచ్‌వోల ధర్నాలతో సకాలంలో సరైన వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సబ్‌సెంటర్లు ఉన్న గ్రామాలలో సీహెచ్‌వోలు చేసే సేవలకు రోజుకు 150-200 సం ఖ్య ఉన్న రోగులు సీహెచ్‌వోలు లేక 40-60కి పడి పోయింది. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొ చ్చినట్లు కనపడుతోంది. జగనన్న ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యం ధర్నాల వల్ల నేడు అందడంలేదు. గ్రామాలలో సుగర్, బీపీ పరీక్షలతో పాటు, ఇతర పరీక్షలు చేసేవారు కరువయ్యారు. ఉన్న సిబ్బందికి సర్వే పేరుతో తిప్పుతున్నారు. గ్రామాలలో దగ్గు, జ్వరం కేసులు నమోదు అవు తున్నా, మందులిచ్చే వారు కరువయ్యారు. దీంతో ఎంతో ఖర్చుపెట్టుకొని పేదలు కార్పొరేట్ ఆస్ప త్రుల చుట్టూ తిరుగుతున్నారు. సబ్‌సెంటర్‌ల సేవలు అరకొరగానే ఉన్నాయి. వైద్యాధికారులు తక్షణం జ్వరాల కేసులు నమోదు అవుతున్న గ్రామాలలో వైద్యశిబిరాలు నిర్వహించి, రక్తపూ తలు సేకరించి, స్పందించి సకాలంలో వైద్యసేవలు అందజేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా హనుమద్ జయంత్యుత్సవాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో పలు ఆల యాలలో గురువారం హనుమద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో హను మాన్ పతాక వాహన యాత్ర నిర్వహించారు. స్వామికి నాగవల్లిదలార్చన, మహాఫల నివేదన, అప్పాలమాల అలంకరణ, హోమాలు, హనుమాన్ దీక్షా మాలాధారణ విరమణలు, సువర్చల సమేత అంజనేయస్వామికి కల్యాణం జరిగాయి. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హాజరై పూజలు జరిపారు. అలయ కార్యదర్శి ఆకుల నరసింహమూర్తి, అభయ అంజనేయ సేవా సమితి, యూత్ సభ్యులు కార్యక్ర మాలను పర్యవేక్షించారు.

కృష్ణ మందిరంలో...

శ్రీ హనుమాను జయంతి పురస్కరించుకొని స్థానిక రామచంద్రరావుపేటలోని శ్రీకృష్ణ యోగ ధ్యాన మందిరంలోని క్షేత్రపాలకుడు శ్రీ భక్తాంజనేయ స్వామికి వివిధ ఫలరసాలతో, సుగంధ ద్రవ్యాలతో విశేష పూజలు జరిగాయి. ఈ పూజలను ఇం దుకూరి మోహనరాజు పర్యవేక్షించారు.

వాకర్స్ అసోసియేషన్ కదళివనంలో...

వాకర్స్ అసోసియేషన్ కదళివనంలో ఆంజనేయ స్వామికి విశేష పూజలు జరిగాయి. వాకర్స్ తిరు ముల సూరిబాబు, దూలం నాగరాజు, కె.అనిల్, బాకా వెంకటేశ్వరరావు, ఏఆర్‌కే సత్యనారాయణ మూర్తి, రాగిరెడ్డి నాగ వర ప్రసాద్ తదితర సభ్యులు పూజలు జరిపారు.

వాసవి ఆలయంలో...

హనుమాన్ జయంతిని వాసవి ఆలయంలో నిర్వహించారు. ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి



బల్లిపాడులో అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం



బల్లిపాడులో సామూహిక పూజలు చేస్తున్న మహిళలు



ఆరుగొలనులో భక్తాంజనేయస్వామికి పూజలు

మండలంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

అత్తిలి: హనుమద్ జయంతి వేడుకలు మండలంలో వాడవాడలా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆంజ నేయస్వామి ఆలయాలలో స్వామివారికి ఉదయం పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకాలు జరి పారు. ఆంజనేయస్వామి సింధూరంతో అర్చనలు చేసి, తమలపాకులతో విశేషంగా అలంకరించారు. అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో అభయాం జనేయస్వామి విగ్రహం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా అలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మండలంలో గల ఆంజనేయస్వామి అలయాలలో స్వామివారికి పూజాదికాలను జరిపి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఘనంగా హనుమజ్జయంతి వేడుక

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలో గురువారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆరుగొలను గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో సొసైటీ మాజీ చైర్మన్ నూకల బుల్లియ్య దంపతులు పీటలపై కూర్చొని తమలపాకు, గంగ సింధూర పూజలను నిర్వహించారు. చినతాడేపల్లి, మాధవరం, నీలాద్రి పురం, అప్పారావుపేట, నందమూరు, కృష్ణాయపా లెం, కృష్ణాపురం, పట్టింపాలెం, కొత్తూరు, వీరంపా లెం, బంగారుగూడెం, జగన్నాథపురం, కుంచనపల్లి తదితర గ్రామాల్లో హనుమజ్జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.

సరస్వతీ పుష్కర యాత్రకు ప్రత్యేక బస్సు

తణుకు అర్బన్: సరస్వతీ నది పుష్కరాలకు వెళ్లే భక్తులు, యాత్రికుల కోసం తణుకు ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజరు సప్పా గిరిధర్‌కుమార్ తెలిపారు. తణుకు బస్టాండ్ నుంచి ప్రయాణికులతో బయలుదేరిన పుష్కర యాత్రా స్పెషల్ బస్సును జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23న ఉదయం వరంగల్లులోని భద్రకాళి మాత సందర్శ నం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దర్శ నం, కొండగట్టు ఆంజనేయ స్వామి, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దర్శనానంతరం 24న ఉదయం కాళేశ్వరం చేరి మహాకాళేశ్వరుని దర్శనం పవిత్ర పుష్కర స్నానం తదుపరి రామప్ప దేవా లయ దర్శనం చేసుకుని, 25వ తేదీ తెల్లవారు జామున తణుకు చేరుతుందని స్పష్టం చేశారు. ఈ పుష్కరయాత్ర స్పెషల్ బస్సు టికెట్ ధర రూ.2100లుగా నిర్దేశించినట్లు చెప్పారు. ఈనెల 25న సరస్వతీ నది పుష్కరయాత్రా స్పెషల్ బస్సు బయలుదేరుతుందన్నారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌక ర్యం అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



తణుకులో పుష్కరయాత్ర స్పెషల్ బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

శ్రీకృష్ణదేవరాయ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక శ్రీకృష్ణదేవరాయ సేవా సంఘం 17వ వార్షికోత్సవ సభ గురువారం కాపు కల్యాణ మండపంలో నిర్వహించారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. వ్యాపారవేత్త, గౌరవాధ్యక్షుడు నంధ్యాల కృష్ణమూ ర్తి పర్యవేక్షణలో నూతన అధ్యక్షుడిగా ఆకుల శ్రీని వాసరావు, ఉపాధ్యక్షుడిగా ఆకన నరసింహమూర్తి, కార్యదర్శిగా సిరంగుల నరసింహమూర్తి, సహ కార్యదర్శిగా చవ్వాకుల వెంకట రమణ, కోశాధికా రిగా వట్టిపులుసు దాన వెంకట సత్యనారాయణ లను ఎంపిక చేశారు. నంధ్యాల కృష్ణమూర్తి మాట్లా డుతూ నూతన కార్యవర్గం మరిన్ని సేవా కార్యక్ర మాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గంధం వెంకట రాజశేఖర్, గార్లపాటి వీరకు మార్, చేవూరి మధుసూధన్, పి.కుమారస్వామి, ఆచంట కోటేష్, ఆవుల శ్రీనివాస్, పాలూరి విశ్వేశ్వ రరావు, మేడిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం

దివ్యాంగ పిల్లలను బడిలో చేర్చండి

తాడేపల్లిగూడెం (టీఓసీ): దివ్యాంగ పిల్లలను బడిలో చేర్పించాలని పలువురు వక్తలు పేర్కొ న్నారు. స్థానిక 35వ వార్డు అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం పిల్లల ఎన్రోల్‌మెంట్ డ్రైవ్ జరిగింది. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.విశాలాక్షి హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భిణుకలు, బాలింతలకు అందజేస్తున్న పోషకాహారం, చిన్నారులను ఆట పాటలతో విద్యను చెబుతున్నార ని, ఐదు సంవత్సరాలు నిండిన బడి వయస్సు పిల్ల లను చేర్పించాలని కోరారు. వివిధ రకాల వైకల్యం లోపం ఉన్న పిల్లలను భవిత సెంటర్‌కు పంపాలని, అందిస్తున్న వివిధ పథకాలను వెల్లడించారు. ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాల ఈశ్వరయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా భవిత సెంటర్‌లో అందిస్తున్న వివిధ పథకాలు, బోధన సామగ్రి, ఉప కరణాలు, అలవెన్సులు, ప్రత్యేక విద్య, ఫిజియోథె రపీ తదితర విషయాలను అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, విజయ, ఆరోగ్య కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం

యోగాతోనే మానసిక ప్రశాంతత

తాడేపల్లిగూడెం (టీఓసీ): యోగాతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని హైదరాబాద్‌కు చెందిన ఇంటర్నేషనల్ మెమరీ ట్రైనరీ టీవీఎస్ సుబ్రహ్మ ణ్యం అన్నారు. పట్టణంలోని గ్రేడ్-1 శాఖ గ్రంథాల యంలో గురువారం వేసవి శిక్షణ శిబిరం బాల బాలికలకు యోగాపై అవగాహన కల్పించారు. టీవీ ఎస్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పిల్లలకు వివిధ ఆసనాలు, వాటి ఉపయోగాలు, ఒత్తిడి లేని చదువు, ఉత్సాహంగా ఉండేందుకు ఏమి చేయాలి, యోగా చేయడం ద్వారా లభించే మానసిక ప్రశాం తతలపై అవగాహన చేశారు. రిసోర్స్‌పర్సన్లుగా హాజరైన ప్రత్తి వీరాస్వామి, ఎ.జనార్దనరావులచే వివిధ కథలు, పుస్తక పఠనం అంశాలపై అవ గాహన కల్పించారు. జి.బాపయ్య శర్మచే పంచాయ తీలు, నగర పంచాయతీలు, మునిసిపల్ వ్యవస్థ, కార్పొరేషన్లు తదితర అంశాలను ప్రస్తావించారు. గంథాలయ అధికారి వి.శ్రీనివాసరావు మాట్లా డుతూ గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.



వేసవి విజ్ఞాన శిబిరంలో యోగా చేస్తున్న విద్యార్థులు, రిసోర్స్‌పర్సన్లు తదితరులు

రోడ్డు భద్రతపై యాక్షన్ టీమ్ పరిశీలన

ఆకివీడు: రోడ్డు ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన యాక్షన్ టీమ్ గురువారం స్థానిక ఉప్పుటేరు వంతెన వద్ద ప్రమాదాల నివారణకు పరిశీలన చేశారు. ఉప్పుటేరు నుంచి ఆకివీడు వైపు వచ్చే రహదారి మలుపు తీవ్రంగా ఉండటం వలన తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించ డంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. రోడ్డు మలుపు నివారణకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. జాతీయ రహదారి నంబర్ 165లో ప్రమాదాల నివారణకు ఆ శాఖ అధికారులు, స్థానిక ఎస్సై, ఆర్‌అండ్‌బీ అధికారులు పలు ప్రాం తాలను పరిశీలించారు. స్థానిక తెల్ల వంతెన దగ్గర నుంచి చెరుకువాడలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వరకూ రోడ్డు పలుచోట్ల ప్రమాద భరితం గా ఉందని, ఎత్తు పల్లాలతోనూ, గుంతలతో ఉం దని ఆ ప్రాంతంలో రోడ్డు పునర్నిర్మాణం చేయాలని పలువురు యాక్షన్ టీమ్‌కు విజ్ఞప్తి చేశారు. యాక్షన్ టీమ్‌లో ఎస్సై హనుమంతు నాగరాజు, ఎన్‌హెచ్ డీఈ ఎన్.శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బీ డీఈ సీహెచ్ టీవీఎస్ ప్రసాద్, ఎన్‌హెచ్ సెక్షన్-2 ఏఈ సబీరా అహ్మద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పుటేరు మలుపు వద్ద రోడ్డును పరిశీలిస్తున్న భద్రత టీమ్ సభ్యులు

మావుళ్లమ్మ నిత్యాన్నదాన పథకం పరిశీలన

భీమవరం (ప్రకాశం చౌక్): శ్రీమావుళ్లమ్మ దేవస్థానం లో జరుగుతున్న శాశ్వత నిత్యాన్నదాన కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి సంద ర్శించారు. వంటకాలను, రోజుకు ఎంత మందికి పెడుతున్నారు పరిశుభ్రత వంటి విషయాలపై ఈవో బుద్ద మహాలక్ష్మీనగేష్‌తో మాట్లాడారు. అదే విధంగా దేవస్థానం ఎదురు రోడ్డులో ఎటువంటి భారీ వాహ నాలకు అనుమతి లేకుండా చూడాలని, కేవలం ద్విచక్ర వాహనాలకే అనుమతి ఇచ్చి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుం డా చూడాలని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డిని ఆదేశించారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ద మహాలక్ష్మీనగేష్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రావి రాంబాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మావుళ్లమ్మ నిత్యాన్న దాన పథకాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

నేడు పాడైన అగ్నిమాపక పరికరాలకు బహిరంగ వేలం

అత్తిలి: మండలంలోని అత్తిలి అగ్నిమాపక కేంద్రంలో పాడైన వివిధ రకాల అగ్నిమాపక పరికరాలను శుక్రవారం ఉదయం 10.30 గంటలకు అత్తిలి అగ్నిమాపక కేంద్రం ఆవరణలో బహిరంగ వేలం వేస్తున్నట్లు అగ్నిమాపక కేం ద్ర అధికారి కె గంగరాజు గురువారం ప్రకటనలో తెలి పారు. ఆసక్తి ఉన్నవారు ఈవేలంలో పాల్గొనవచ్చని, పాటను దక్కించుకున్న వారు అదేరోజు పూర్తి సైకం చెల్లిం చి వస్తు సామగ్రిని తీసుకు వెళ్లాలని చెప్పారు.

ఎండీయూ వ్యవస్థను రద్దు చేయడం సరికాదు

తాడేపల్లిగూడెం రూరల్: ఎండీయూ వ్యవస్థను రద్దు చేయడం సరికాదని సీపీఎం మండల కమిటీ పేర్కొంది. గురువారం మండలంలోని ఇటుకుల గుంట గ్రామంలో సీపీఎం మండల కమిటీ సమా వేశం కండెల్లి సోమరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జూన్ 1వ తేది నుంచి ఇంటి వద్దకే రేషన్ బియ్యం సరఫరా ఆగిపోతుందని, రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి తెచ్చుకోవాలనే ప్రభుత్వ ఆలోచనలను పునఃసమీక్షించాలని, ఎండీయూ వ్యవస్థను రద్దు చేయకుండా మరింత బలోపేతం చేయాలని మండల కమిటీ డిమాండ్ చేసింది. సీపీ ఎం మండల కన్వీనర్ పాలుపూరి సత్యనారాయణ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలంటే ప్రభుత్వం ప్రకటించినట్లుగా సన్న బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరారు. ఎండీఎం వ్యవస్థను రద్దు చేయడం వల్ల వాటిపై బతికే డ్రైవర్లకు ఉపాధి లేకుండా పోతుంద న్నారు. ఎండీఎం వ్యవస్థను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పూరెళ్ల సుబ్బారావు, పాలుపూరి సత్యవ తి, పురిటిగడ్డ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక 33/11 కేవీ హౌసింగ్‌బోర్డు సబ్ స్టేషన్ పరిధిలో ఎఫ్‌సీఐ కాలనీ ఫీడర్‌కు, కొండయ్య చెరువు సబ్ స్టేషన్ పరిధిలో కడకట్ల ఫీడర్‌లకు సంబంధించి విద్యుత్ లైన్‌లలో మరమ్మతులు, విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్లు కొమ్మలను నరికేందుకు ఈ నెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంద ని, ఏపీ ఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం డివిజన్ ఈఈ కె.నరసింహమూర్తి వెల్లడించారు. వీకర్స్‌కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ, అబ్బుల కొట్టు సెంటర్, సత్యవతి నగర్, ఆరు కొట్టుల సెంటర్, అంబేడ్కర్ నగర్, కడ కట్ల ఏరియా, రైల్వే గేటు ఏరియా, హెచ్‌సీ గ్యాస్ ఏరియా, యానాదుల కాలనీలలో విద్యుత్ సరఫర నిలిపివేస్తున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

జాబ్ మేళాకు 104 మంది ఎంపిక



అప్పాయింట్‌మెంట్ లెటర్లతో అభ్యర్థులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): స్థానిక శ్రీ వాసవి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లా కలెక్టర్ ఆధ్వ ర్యంలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారిచే జాబ్ మేళా నిర్వహించారు. 15 కంపెనీలకు సం బంధించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. 322 మంది యువత హాజరు కాగా, వీరిలో 104 మం దిని వివిధ కంపెనీలకు ఎంపిక చేశారు. ఏపీ రాష్ట్ర స్కిల్ డవలెప్‌మెంట్ కార్పొరేషన్ తరుపున పి.లోక్‌మాన్, ఆంజనేయులు, కళాశాల చైర్మన్ ఎన్వీ రమణరావు, ప్రిన్సిపాల్ మద్దాల రామకృ ష్ణ, సెక్రటరీ మండ బ్రహ్మజీ, ట్రెజరర్ సున్న సుందరం తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా కిట్‌లు పంపిణీ



ఇరగవరంలో ఫైలేరియా కిట్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇరగవరం: మండలంలోని ఇరగవరం, రేలంగి పీహెచ్‌సీల్లో గురువారం ఫైలేరియా వ్యాధిగ్రస్తు లకు మార్పిడీటీ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో మం డల వైద్యాధికార్లు బంగారు రవి, వి లక్ష్మీ, కాంతి రెడ్డిలు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు ఈ కిట్లు వినియోగించుకోవాలన్నారు. ఫైలేరియా కంట్రోల్ యూనిట్ వారు సూచించిన వ్యాయామ పద్ధతులను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో షేక్ ఖాన్, సబ్ యూనిట్ ఆఫీసర్ గుడిమెట్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.